
145
1
మినర్వా పిక్చర్సు వారి
సారంగధర
దర్శకత్వము
వి.యస్. రాఘవన్
Rights Controlled By
THE ANNAMALAI CORPORATION (PRIVATE) LTD.
MADRAS 17.

నటీనటవర్గం

యన్. టి. రామారావు	పి. భానుమతి
యస్. వి. రంగారావు	పి. శాంతకుమారి
ముక్కామల కృష్ణమూర్తి	రాజసులోచన
రేలంగి వెంకట్రామయ్య	సురభి బాలసరస్వతి
గుమ్మడి వెంకటేశ్వరరావు	ప్రభావతి
చలం	
ఏ. వి. సుబ్బారావు	గౌరీపతిశాస్త్రి
మిక్కిలినేని	విశ్వనాథశాస్త్రి
సి. వి. వి. పంతులు	సి. హెచ్. వి. రావు

నృత్యం : ఇ. వి. సరోజ

నేపథ్య గాయకులు : ఘంటసాల,
పి. నాగేశ్వరరావు,
మాధవపెద్ది సత్యం,
యం. యస్. రామారావు,
పి. లీల, జిక్కి కృష్ణవేణి,
స్వర్ణలత.

⋆ సారంగధర కథ ⋆



రాజరాజనరేంద్రుడు రాజమహేంద్రవరం రాజధానిగా ఆంధ్రదేశం పాలిస్తున్నాడు. ఆ రాజుకు రత్నాంగి రాణి, సారంగధరుడు కొడుకు. సింగన్న మంచి మంత్రి, గంగన్న దుష్టమంత్రి. నన్నయభట్టు "కుల బ్రాహ్మణుడు" ఆస్థానకవి. ఆయన అప్పుడు ఆంధ్రమహాభారతం వ్రాస్తున్నాడు. ఆయనే సారంగధరుడికి గురువుకాబట్టి తన పద్యాలు వ్రాసిన వెంటనే వినిపిస్తూ హితోపదేశం చేస్తూ వుండేవాడు. సారంగధరుడు విద్యావినోదాలలోను ఆటపాటలలోను సాముగరిడీలలోను గడితేరినవాడు. యువరాజంటే ప్రజలకు ప్రాణం. అతగాడికి సింగన్నమంత్రి కుమారుడు సుబుద్ధిన్నీ, హాస్యవినోదకుడు మాండవ్యుడున్నూ యెప్పుడూ కూడా తోడునీడగా వుండేస్నేహితులు. సారంగధరుడు ఆస్థానంలో సామంతరాజు మంగరాజుగారి కుమార్తె కనకాంగిని ప్రేమించాడు.

ఇలా ఆనందంగా ఉంటూవుండే కాలంలో దేశంలో అక్కడక్కడ అల్లర్లు పితూరీలు తిరుగుబాట్లు బయలుదేరినై. వీటికి కారణం రంపసీమ పాలించే రంగరాజుగారని, ఆయన ఆసరా చూచుకొని కొందరు కుట్రలు సాగిస్తున్నారని రాజ

రాజ నరేంద్రుడికి తోచి ఆలోచనమీద సారంగధరుణ్ణే రాయ బారిగా రంగరాజు దగ్గరికి పంపుతాడు. సారంగధరుడు తల్లి దగ్గర సెలవు పుచ్చుకొని, రహస్యంగా కనకాంగితో చెప్పి స్నేహితులను కలుసుకొని బయలుదేరుతాడు.

దారిలో అడవి. అక్కడ ఎదురుచూడని విధంలో చిత్రాంగి సారంగధరులు ఒకరినొకరు చూచుకోవడం ఏర్ప డుతుంది. చిత్రాంగి రంపసీమ ప్రభువు రంగరాజుగారి కుమార్తె అని తెలుస్తుంది. వెంటనే ఆమెకు సారంగధరుడు ఫలానా అని తెలిసి అతనిమీద ప్రేమ అంకురిస్తుంది. అత నేమో చలించలేదు. ఎవరిదోవను వాళ్లు పోతారు.

సారంగధరుడు రంగరాజును దర్శించి అక్కడ సభా సదులనూ, ప్రజలనూ సందర్శించి పితూరీలు మొదలైన వాటికి అవకాశం లేకుండాచేసి, అందరినీ మంచిచేసుకొని చాకచక్యంగా మెలిగి ఊరువచ్చి చేర్తాడు.

ఇలాఉండగా సారంగధరుడికి పెళ్ళి ఏర్పాట్లు ఆలోచ నలు ప్రారంభమాతాయి. ఏయే దేశాలనుంచో చిత్ర పటాలు రాజుల కుమార్తెలవి తెప్పించి చూచి, ఏదీ నచ్చక ఆఖరుకు చిత్రాంగిమీద చూపు నిలుపుతారు. రంగరాజును అడిగి సారంగధరుడి పటం చూపించి ఇక్కడి పురోహితులు నచ్చచెప్పిం తర్వాత రంగరాజు, తన కుమార్తెను కూడా ఇష్టమేనని ఒప్పుకుంటాడు.

ఈ సంగతేమీ ఎరగని సారంగధరుడు కనకాంగిని పెళ్ళిచేసుకుంటానని వాగ్దానం చేస్తాడు. తల్లిదండ్రులడిగితే చిత్రాంగి తనకక్కరలేదంటాడు. రాజరాజనరేంద్రుడు దుష్ట

మంత్రి గంగన్న దుర్బోధవల్ల తన కత్తి పంపించి అది సారంగధరుడిదనే భ్రమ కలిగించి ఆ రాజపుత్రిని తాను పెళ్ళాడుతాడు. ఈ సంగతి చిత్రాంగికీ ఆమె తండ్రికీ తెలిసిపోతుంది. రంగరాజు అప్పుడే ఖడ్గమార్గంలో కసితీర్చుకుంటానని ఆక్రోశపడితే చిత్రాంగి ఆపి తాను మంచితనంగా కార్యమార్గంలో సమాధానవిధానంలో పని నెఱవేర్చుకుంటానని బయలుదేరి అత్తవారి ఊరికి వస్తుంది.


రాజమహేంద్రవరంలో రాజరాజు చిత్రాంగీదేవికి ప్రత్యేక అంతఃపురం ఇచ్చి పరిచారికలనిపంపిస్తే ఆవిడ అంతఃపురం చాలని ఆ పరిచారికలను వెనక్కుపంపించితనవాళ్ళతోటే కాలక్షేపంచేస్తూ వ్రతమనే సాకుపెట్టి ముసలిరాజును దగ్గరికి రానీకుండా చేసి, తాను సారంగధరుడి చిత్రపటానికి పూజ చేస్తూవుంది. ఎలాగైనా సారంగధరుడి భేటి కలుగజేసుకొని అతనికి సంగతులు చెప్పి స్వాధీనం చేసుకొందామని సమయం నిరీక్షిస్తూవుంది. ఇలా ఉండగా ఆమె చేటి మల్లిక మెల్లగా మాండవ్యుణ్ని స్వాధీనంచేసుకొని సారంగధరుడికి పావురాల ఆట చాలా యిష్టమనీ ఆయన పావురానికి ప్రియమైన పెంటి పావురం ఉంటే దాన్ని మాండవ్యుడివల్ల గ్రహిస్తుంది.

చిత్రాంగివ్రతంవల్ల రాజుకు ఏమీతోచక అడవికి వేటకుపోతాడు. సారంగధరుడు పావురాలాటకు దిగుతాడు. చిత్రాంగి ఆ పెంటిపావురంతో సారంగధరుడి పావురాన్ని ఆకర్షించి తన మేడమీదికి చేర్చుకుంటుంది. పావురంకోసం సారంగధరుడు, సుబుద్ధి వద్దంటూవున్నా వినక, బయలుదేరి చిత్రాంగి మేడమీదికి పోతాడు. అక్కడ చిత్రాంగి ఆదర

ముతో సారంగధరుణ్ని పిలుచుకొని ఆమాటా ఈమాటా చెప్పతూ, ఫలహారాలు పానీయాలు యిస్తూ తన ప్రేమ బైట పెడుతుంది. ఆ మహానుభావుడు తండ్రి పొరబాటుకు తాను బాధ్యుణ్ని కాననీ, తనకు చిత్రాంగిమీద ప్రేమ లేదనీ పలికి వెళ్ళిపొయ్యే వేగంలో తన చెప్పులు, కత్తి, పైపంచె అక్కడే వదలి పోతాడు.

ఈ లోపల రాజరాజనరేంద్రుడు వేటనుంచి తిరిగి రావడం, ఇక్కడ సారంగధరుడికి పెళ్ళిప్రయత్నాలు జరుగుతూ ఉండడం, చిత్రాంగి మేడమీదికి రాజుపోయి అనుమానంవల్ల కుమారుడిమీదకోపగించి, పెళ్ళిచేసుకోబొయ్యే అబ్బాయిని పీటలనుంచి రప్పించి శిక్షించడం, చిత్రాంగి తర్వాత చరిత్ర.

ఇదంతా తెరమీద చూడండి.





రత్నాంగి-ప్రార్థన

జయజయ మంగళగౌరీ
జయజయ శంకరి కౌమారీ
నీవేజగతికి కారణమమ్మా
పరదేవతవు నీవేనమ్మా
నీ నే మా యిలవేలుపువమ్మా
దయగొనవమ్మా అమ్మమ్మా
॥జయజయ॥


చల్లని నీకను సన్నలలోనా
కొనసాగును మా కోరికలన్నీ
నిలబడవే మా కన్నుకాపుగా
జయమునొసంగవె సర్వమంగళా
॥జయజయ।

చిత్రాంగి.

ప॥ మనసేమో మాటలో
దిను నీమో॥
అ॥ చెలువులొలక బోసెనే
నిలువుదోపు జేసెనే
పిలుచుచున్న మౌనముగా
మరలి చనియెనే ॥మన॥
సా॥ ఆ వసంత జయంత కుబేరకుమారులా
సోయగాలు చూరాడే సుకుమారునీ
నవలా నవయౌవన చోరునీ
చ॥ మనసుదోచి మైమరచే
మనసు తీరునా ॥మన॥
సా। నా నోములు ఫలియించీ
నా దైవము కరుణించీ
అతడే నను పాలించినా
చ॥ విరుల వింటి జోదును నే
బంటు చేయనా ॥మన॥

సారంగధరుడు - కనకాంగి
డ్యూయెట్టు.

సారం - అన్నానా! భామినీ
కన - ఏమనీ
సారం - యెపుడైనా అన్నానా!
అరవిరిసిన పూలలోన
నీదు మురుపె మెరిసేనని
మాటవరస కెపుడైనా
అన్నానా! భామినీ!
యెపుడైనా!



కన - అన్నానా! మోహనా!
సారం - ఏమనీ
కన - ఎపుడైనా
తొలిచూపులనాడె నీవు
వలపు దోచికొనినావని
ఆదమరచి యెపుడైనా
అన్నానా! మోహనా! ఎపుడైనా!
సారం - లోకానికి రాజునైన
నీ ప్రేమకు దాసుడనని
మాటవరస కెపుడైనా
అన్నానా! భామినీ! ఎపుడైనా!
కన - నిన్నె నమ్ముకొన్నానని
నీవే నా దైవమని
ఆదమరచి ఎపుడైనా
(సారం, కనకాంగి చేరి -)
అన్నానా! మోహనా! ఎపుడైనా



చిత్రాంగి

సాకీ॥ రాజా-నారాజా-ఓరాజా॥
ఓనారాజా- ఇటుచూడవోయి



నేనోయ్ - భీతిలవలదోయి ॥ఓనా॥
అలిగిపోతివి - అలనాడు
జోనా నేడేది నీకుదారి ॥ఓనా॥
కూరితమిమీరి దరి జేరనా
మురిసి నీ ప్రేమాల కరిగిపోనా
వేసీకూరిమి చెరలోనా
కోసరి నాదాసు చేసుకోనా ॥ఓనా॥

అంపకాలపాట - బృందగానం

పోయిరా మాయమ్మ పోయిరావమ్మా
పోయిరా మాయమ్మ బంగారుబొమ్మా
ఇలవేల్పువై యిచట వెలసినావమ్మా
పువ్వుల పానుపులలో పెంచినామమ్మా
॥పోయిరా॥

మనసులో బరువునా అడుగుతడబడకా
పెనగొనిన మమతలను మనసు సుడిబడకా
॥పోయిరా॥

ధవుడె నీదైవమని తలపోయవమ్మా
జీవితము ప్రేమకై వెలపోయవమ్మా
॥పోయిరా॥

కనకాంగి - డ్యాన్సు.

సాగేను బాలా - ఆటా సందెవేళా
రాగాల డోలా - మహానందమేళా ॥సాగే॥
కోరి చెలీ చెంత జేరీ
జత కోరేను హంస వజీరు
రొల తేటులా తొలి పాటకూ
వెలపోసేను పూబాల అందాలనూ ॥సాగే॥



పొంగి మయూరాల లీలా
నటియించేను వాహనసారా



నా కోరిక నెరవేరునే
నయగారాల నారాజు- నన్నేలునే:
ఈరోజు ॥సాగే॥

మాండవ్యుడు - మల్లిక

మల్లి- ఓచిన్నవాడా! ఓచిన్నవాడా
ఒక్కసారి నన్నుచూడు ఓ వన్నెకాడ
మాం- ఓ చిన్నదానా ఓచిన్నదానా
వగలమారిపిలుపులేలే వయ్యారికానా
మల్లి- నిన్నూకోరినదాన పొన్నారిచిన్నదాన
నిన్నూకోరిన...
చిన్నారి మనసిడి వెన్నాడినారా, చిన్నారిమనసిడి...
ఇన్నాళ్ళకిపుడు కన్నులచూచినార, ఇన్నాళ్ళ...
ఓచిన్నవాడ ఓచిన్నవాడ
ఒక్కసారి నన్నుచూడు ఓ వన్నెకాడ, ఒక్కసారి...
మాం- పుచ్చపూవులవంటి దాన
పచ్చపచ్చనిదాన
మల్లి- ఆహో ఆహో ఆహో ఆ
మాం- పుచ్చపూవులవంటిదాన
పచ్చపచ్చనిదాన
విచ్చుకత్తివంటిదాన
ఉచ్చులేనిదాన
మల్లి- నేనా
మాం- ఆ
విచ్చుకత్తివంటిదాన
ఉచ్చులేనిదాన
ఇచ్చేసి నాపావురాన్ని
వచ్చినదారిని పోవే
ఓ చిన్నదానా ఓ చిన్నదానా
వగలమారి పిలుపులేలే వయ్యారికానా, వగలమారి...

మల్లి - మెచ్చి చేరవచ్చాను మేటి కబురు తెచ్చాను
మెచ్చి చేర... మేటి కబురు
నచ్చితే నామనసే ఇచ్చేపోతాను
నచ్చితే...

మాం - ముచ్చటైన చిన్నదాన మచ్చుచల్లి వెళ్ళబోకే
ముచ్చటై ... మచ్చుచల్లి ...
ఓ చిన్నదాన...
ఓ దానా ఓ దానా ఓ చిన్నదానా ఓ చిన్నదానా !

రాజరాజు - పద్యం.

నను నీ గోత్రజు సేచనేల యనుటల్ న్యాయంబుగా దజ్జ! చ
య్యన దోబుట్టువులైన యజ్జముల నీ వయ్యో! పగల్ మీర ది
మ్మనయం జేయుదు వౌనవున్, కువలయాపేక్షల్ మదింగల్గు, రా
జులకుం దమ్ములమీద కాంక్షలవి యెచ్చో పుట్టగా నేర్చునే.



కోయల నాట్యం

పురుష - వన్నెచిన్నె గువ్వా -
సన్నజాజి పువ్వా రావే
తళుకుబెళుకు రవ్వా

స్త్రీ - ఉన్నమతి పోయెనా -
కన్నెమనసాయెనా పోపో
ఒల్లజేజి నాయనా

పు - ఒడలు నెమిలిపురి వరసా
బృందము మెరయునే

స్త్రీ - ఉడతకుచ్చువలె శిరసూ
బృందము నెరసెతే

పు - నాపస చూడవె బరిలోనా
స్త్రీ - మాటలు కోటలు దాటునులే ॥వన్నెచిన్నె॥
పు - జుంటు తేనె ఆననీయవే - చెలియరో
స్త్రీ - అంటుకాడ మనకదునూ దొరికలే
పు - వేటకు జంటగ పోదామా
స్త్రీ - గూటిని ఒంటరి చిలకనురా ॥వన్నెచిన్నె॥

సారంగధరుడు - పద్యం.

సీ॥ గగనసీమంతినీ కంఠహారములోన
దనరారు నాయక మణియనంగ
హాయిగా నందనోద్యానసీమనునుక్క
అందాల కొదమ రాయంచయనగ
అమరుఁలైరావత హస్తాగ్రమున వేయ
చెలువారు మలెపూ చెండనంగ
గంగాధరుని మౌళి రంగుగా కొలువయి
పసలు నించెడు చంద్రవంకయనగ
చూడుడదిగో నిక్కి చుక్కలలో నిల్చి
రెక్కలార్పకుండ చొక్కకుండ
ఆకసాన తేలి ఆడుచున్నది నాదు
పావురమ్మ రాచఠీవి మెరయ



సుబుద్ధి - పద్యం.



రాజిపుడూరలేదు చెలి
ప్రాయపు బిత్తరి నీవు రూపు రే
ఖాజిత మన్మథుండ వటు
గావున పోదగదయ్యా నీకు ఓ
రాజకుమార! ఎక్కడి ప
రాకిటు చూడగదయ్యా; భామినీ
రాజుల చిత్తముల్ తెలియ
రా దెటుపో యెటు వచ్చునోగదా.

చిత్రాంగి.

అడుగడుగో - అల్లడుగో, అభినవనారీ మన్మథుడూ
మదిలో మెదలే దేవుడే - కనుపించెను కన్నులకే. ॥అడుగడుగో॥
వ్రతము ఫలించె బ్రతుకు తరించె వరుడరుదెంచెనుగా ॥అడుగ॥
సాకీ - నీరూపురేఖా - నీ నవయౌవన శోభా
సఫలమయే శుభవేళా సమకూరెనుగా ॥అడుగడుగో॥
సాకీ - నీచెలికానిని దోచుకొనేననీ, అలుగకుమా - పావురమా

నీ ఉపకృతికీ - బహుకృతిగా, నైకొనుమా నా ప్రేమా ॥అడుగడు॥

చిత్ర- అల్లన గాధిరాజసుతు । దర్మిలి మేనక ముద్దొనర్పరా
గిల్లి కవుంగిలింప దమ । కించుటగంటివె రాకుమార !

సారం- ఔను
అల్లనగాధిరాజసుతు । దర్మిలి మేనక ముద్దొనర్పరా.
గిల్లి కవుంగిలింప దమ । కించుట బాల్యముగాదె మాతరో

చిత్ర- అక్కజ మీ పటమ్ము గను । మా మురళీధరు డోలలాడు న
మ్మక్కల కట్టు పుట్టములు । మాయగ చేకొని కొమ్మనెక్కి 'రం
డిక్కడనున్న వందుకొనుడీ' యనురీతి



సారం- నిజమ్ముకంటికిన్
జిక్కని కృష్ణలీలల వి
శేషమదే కనవమ్మ సూటిగా

సారంగధరుడు
వలదమ్మా యిటువంటి కానిపని ఓ.
వామాక్షి ఈ వెఱ్ఱి బు
ద్ధులు నీకేల ఘటిల్లెనమ్మ, తెగువన్
దుర్భావలిప్తాడి యీ
కొల నాకేటికి గట్టెదమ్మ మరి లో
కుల్ విన్న నేమందుర
మ్మ, లఘుత్వంబుగ జూతురమ్మ, తగద
మ్మా, ధర్మమూహింపుమా.

సారంగధరుడు పద్యం

కావక రాజు చిత్తము వ
కావకలై తెగజూచునట్టులా
హా ! విపరీతమైన పలు
కాడెదవంటివి, ముక్తో 'వినాశకా
లే విపరీతబుద్ధి' యని
పెస్స బయల్పడ జెప్పినారె కా
నీ విధియాడుమీ యనగ
నీవిధి నాడెదు సుమ్ము భామినీ

మంగళహారతి.

మంగళము మంగళము మంగళమనరే
మంగళమనిపాడరె సారంగనయనలు ॥మం
రతనాంగి కొమరునకు రతిరాజ సుందరునకు
రారాజు తనయునకు సారంగధరునకు ॥మం
పొంగారు కూరుముల రంగారు హారతులు
కనకాంగి వరునకు సారంగధరునకు ॥మం
జయమంగళమనిపాడరె సారంగనయనలు

రత్నా : కలలు కరగి పోవునా అలముకొనిన ఆశలిటే మలగునా-
కులము నిలుపు కొడుకువనీ, తలచినాన నామదీ
మారిపోయె దైవమిలా మనసులా ॥కలలు కరగిపోవునా

కనకా : వెలుగు లారిపోయినవా, బ్రతుకు తెల్లవారెనా
తెగని వగపె వలపులకూ, ఫలముగా కథలె మిగిలిపోవునా

సారం : తుచ్ఛవిషయ వాంఛలకై, మచ్చరా లివేలనో
విచ్ఛిపోక దేహమిటే, నిలుచునా నొసటిరాత మారునా

చిత్రా : ఎరుగు నెన్నో ధర్మములా, ఎరుగడాయె ప్రేమలా
వెరచి కలచు నామనసూ కలచెగా - ॥కలలుకరగిపోయెగా

సారంగధరుడు - పద్యం,

సీ॥ జగము నా శీలము సత్యమ్ము గమనించి
నన్ను దోషిగ నెంచకున్నచాలు
మోహమ్మునకు కేలుమోడ్చి చరింపక
తెలివితో జనులు వర్తిలినచాలు
కామమ్మునకు లోనుగాక పాతివ్రత్య
మును సతుల్ రక్షించుకొనినచాలు
స్వార్థకోపావేశపరుడుగాక నృపుండు
న్యాయ రక్షాదక్షుడైన చాలు
పరము స్థిరమని ఇహము అస్థిరమటంచు
ఎరిగి మానవుల్ జీవింతురేని చాలు
నీ పదమ్ముల నామది నిలుచునేని
చాలునయ్యా మార్కండేశ ! సాధుశరణ !

సాంకేతికవర్గం

కథ, సంభాషణలు, పాటలు :
సముద్రాల రాఘవాచార్య

సంగీతం : ఘంటసాల

నృత్య దర్శకులు :
పసుమర్తి కృష్ణమూర్తి
మాధవన్, సంపత్.

కళ : S. V. S. రామారావు

మేకప్ : హరిబాబు,
స్వర్ణప్ప,
నాగేశ్వరరావు

సెట్టింగ్స్ : టి. నీలకంఠన్

కెమేరా :
H. N. శ్రీవాత్సవ

నిర్మాత :
టి. నామదేవరెడ్డియార్

ప్రాసెసింగ్ :
వి. డి. యస్. సుందరం
(విజయా లేబొరేటరీస్)

స్టిల్సు :
R. N. నగరాజారావు,
మీనాక్షీ సుందరం.

ఎడిటింగ్ : V. S. రాజన్

సౌండు :
టి. ఆర్. సారంగపాణి

పాటల రికార్డింగ్, రీరికార్డింగ్ :
ఆర్. కణ్ణన్ (రేవతిలో)

స్టూడియో : రేవతి

ఫోటోగ్రఫీ దర్శకుడు :
యన్. సి. బాలకృష్ణన్

దర్శకుడు :
వి. యస్. రాఘవన్

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2.

త్వరలో

వి. యల్. నరూస్సస్ వారి

సితారోన్ - సే - ఆగే

అశోక్ కుమార్, వైజయంతిమాల, రాజసులోచన.

కృష్ణా ఫిలింస్ వారి

ఉస్తాద్

అంజలి, అశోక్ కుమార్, భగవాన్,

వర్మ పిక్చర్సు వారి

నైట్ క్లబ్

అశోక్ కుమార్, కామినికౌశల్, గోప్.

భాస్కర్ పిక్చర్సు, గుంతకల్.